ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
# టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 28
సంచిక : 145
పేజీలు : 3
శనివారం, ఫిబ్రవరి 14, 2026
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## కౌంటింగ్ కేంద్రం వద్ద ఉద్రిక్తత



**బీఆర్ఎస్, సిపిఎం శ్రేణుల ధర్నా**

**టీ మీడియా,ఫిబ్రవరి13, ఖమ్మం రూరల్ :** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపల్ ఓట్ల కౌంటింగ్ కేంద్రం వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. మొత్తం 16 వార్డులకు ఓట్ల లెక్కింపు ప్రక్రియ చేపట్టడం జరిగింది. అయితే మూడో వార్డులో స్వతంత్ర అభ్యర్థి చేతిలో కాంగ్రెస్ అభ్యర్థి 17 ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సూచన మేరకు రీకౌంటింగ్ చేశారు. అయినప్పటికీ 17 ఓట్ల తేడాయే రావడంతో స్వతంత్ర అభ్యర్థి విజయాన్ని అధికారికంగా ప్రకటించారు. అయితే మొదటి వార్డులో బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చేతిలో 5 ఓట్ల తేడాతో పరాజయం పొందాడని అధికారులు తెలిపారు. అదేవిధంగా 18వ వార్డులో సైతం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి 8 ఓట్ల స్వల్ప తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి చేతిలో ఓటమిపాలు కావడం జరిగిందిస్వల్ప తేడాలతో మిగతా 3లో

**ఉమ్మడి ఖమ్మంలో**

# కాంగ్రెస్ క్లీన్ స్వీప్

## అన్ని మున్సిపాల్టీలు హస్తగతం

### -ముగ్గురు మంత్రులుండటంతో అవలీలగా గెలుపు



**టీ మీడియా, ఫిబ్రవరి13, ఖమ్మం బ్యూరో :** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేసింది. మున్సిపాలిటీలన్నింటిలో స్పష్టమైన ఆధిక్యంతో సత్తాచాటింది. అశ్వారావుపేట, ఇల్లెందు, కల్లూరు, మధిర, సత్తుపల్లి, వైరా, ఎదులాపురం మున్సిపాలిటీలను హస్తం పార్టీ కైవసం చేసుకుంది. అశ్వారావుపేటలో 22 వార్డులకుగానూ కాంగ్రెస్-17, బీఆర్?ఎస్? -2, ఒకటి, ఇతరులు రెండు వార్డుల్లో గెలిచారు.మధిరలో 18 వార్డులు గెలిచిన హస్తం : ఇల్లెందులో 24 వార్డులకు గానూ కాంగ్రెస్ 19, బీఆర్?ఎస్?-3, ఇతరులు-3 చొప్పున విజయం సాధించారు. కల్లూరులోని 20 వార్డులలో కాంగ్రెస్ 12 వార్డులను ఒడిసిపట్టింది. బీఆర్?ఎస్? - 6, బీజేపీ - ఒక స్థానంలో, ఇతరులు ఒకటి గెలుచుకున్నారు. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క నియోజకవర్గం మధిరలోనూ కాంగ్రెస్ పట్టు నిలుపుకుంది. 22 వార్డులలో కాంగ్రెస్ 18, బీఆర్?ఎస్ ఒకటి, ఇతరులు మూడు చొప్పున గెలుచుకున్నారు.ఖమ్మం జిల్లాలోని వైరా, మధిర, ఏదులాపురం, సత్తుపల్లి, కల్లూరు మున్సిపాలిటీల్లోని 117



వార్డులకు గానూ 83 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం దక్కించుకుంది. అలాగే భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు, అశ్వారావుపేట మున్సిపాలిటీల్లోని 46 వార్డులకు 36 వార్డుల్లో కాంగ్రెస్? జెండా ఎగురవేసింది. అభ్యర్థుల గెలుపుతో పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహం నెలకొంది. కాంగ్రెస్ కార్యకర్తలు కౌంటింగ్ కేంద్రాల వద్ద పెద్ద ఎత్తున సంబురాలు చేసుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులతో విజయోత్సవ ర్యాలీలు చేపట్టారు.కొత్తగూడెం కార్పొరేషన్?లో హంగ్ : మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో ఎన్నికలు రసవత్తంగా జరిగాయి. 60 డివిజన్లకు సీపీఐ- 24, కాంగ్రెస్- 20, బీఆర్?ఎస్ - 9?, సీపీఎం- 1, బీజేపీ -1, స్వతంత్రులు ఐదుచోట్ల చోట్ల విజయం సాధించారు. దీంతో కొత్తగూడెం నగరపాలికలో హంగ్? ఏర్పండింది. మేయర్ పీఠం దక్కించుకునేందుకు 31 మంది కార్పొరేటర్లు కావల్సి ఉండగా సీపీఐకి మద్దతు ఇవ్వనున్నట్లు బీఆర్?ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రకటించారు. దీంతో మేయర్? పదవి సీపీఐ ఖాతాలో చేరనుంది.

**మున్సిపాలిటీల్లో వార్డులతో పూర్తి వివరాలు..**

ఏదులాపురం -32 వార్డులు:కాంగ్రెస్ - మిగతా 2లో

# వైరా మున్సిపాలిటీ కాంగ్రెస్ కైవసం

### - 7 వార్డుల్లో బీఆర్ఎస్

**టీ మీడియా ,ఫిబ్రవరి 13, వైరా:** వైరా మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ విజయభేరీ మోగించింది. వైరా మున్సిపాలిటీ పీఠం హస్తగతమైంది . మున్సిపాలిటీలోని 20 వార్డుల్లో కాంగ్రెస్ ప్యానెల్ 13 వార్డుల్లో విజయం సాధించగా, బీఆర్ఎస్ ప్యానల్ 7 వార్డుల్లో గెలుపొందింది. మున్సిపాలిటీలోని 1, 3, 4, 6, 7, 9, 13, 14, 16, 17, 18, 20 వార్డుల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 19వ వార్డులో కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. బీఆర్ఎస్ పార్టీ 2, 5, 8, 11, 13 వార్డులలో విజయం సాధించింది. 10వ వార్డును బీఆర్ఎస్ బలపరిచిన సిపిఎం, 15వ వార్డును సీపీఐ కైవసం చేసుకున్నాయి. 14వ వార్డు కాంగ్రెస్ అభ్యర్థి ధీరావత్ వెంకటేశ్వర్లుకు అత్యధికంగా 430 ఓట్ల మెజార్టీ రాగా, 15వ వార్డులో సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజకు అత్యల్పంగా 18 ఓట్ల మెజారిటీ వచ్చింది.ూశ్రీంశీ క్ష్మఘుౕ - ప్రధాన పార్టీలకు గుణపాఠం.. పాల్వంచ 42వ డివిజన్‌లో ఊహించని తీర్పు13 కాంగ్రెస్.... 7 బీఆర్ఎస్వైరా మున్సిపాలిటీలోని 1వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి మద్దెల రవిపై కాంగ్రెస్ అభ్యర్థి మోరు శ్రీకాంత్ 121 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శ్రీకాంత్ కు 618, మద్దెల రవికి 497 ఓట్లు లభించాయి. 2వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల గీతపై బీఆర్ఎస్ అభ్యర్థిని తిరుపతి శివకుమారి 402 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. శివకుమారికి 717, బత్తుల గీతకు 315 ఓట్లు లభించాయి. 3వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి కారుకొండ బోసుపై కాంగ్రెస్ అభ్యర్థిని బొర్రా ఉమాదేవి 154 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. బొర్రా ఉమాదేవికి 531, కారుకొండ బోసుకు 377 ఓట్లు లభించాయి. 4వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని నిమ్మతోట జయమ్మ పై కాంగ్రెస్ అభ్యర్థిని నిమ్మతోట శ్రావణి 223 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. శ్రావణికి 504 , నిమ్మతోట జయమ్మకు 281 ఓట్లు లభించాయి. 5వ వార్డులో సిపిఐ అభ్యర్థి మిట్టపల్లి రాఘవరావుపై బీఆర్ఎస్ అభ్యర్థిని కట్టా స్వరూప రాణి 178 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. స్వరూపరాణికి 506 , రాఘవరావుకు 328 ఓట్లు లభించాయి. 6వ వార్డులో సిపిఎం అభ్యర్థిని మాదినేని రజనిపై కాంగ్రెస్ అభ్యర్థిని కాపా చంద్రకళ 286 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. చంద్రకళకు 528, రజనికి 242 ఓట్లు లభించాయి. 7వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి పణితి శాంతయ్యపై కాంగ్రెస్ అభ్యర్థి పణితి సైదులు 176 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.ూశ్రీంశీ క్ష్మఘుౕ - విలీన గ్రామాల్లో విచిత్ర పరిస్థితి.. 3 గ్రామాల్లో బీఆర్ఎస్ కూటమి హవా13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని..సైదులకు 529 , శాంతయ్యకు 353 ఓట్లు లభించాయి. 8వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కన్నెగంటి నాగేశ్వరరావుపై బీఆర్ఎస్ అభ్యర్థి చిలక చిన్న కోటయ్య 294 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. చిన్నకోటయ్యకు 675, నాగేశ్వరరావుకు 381 ఓట్లు



లభించాయి. 9వ వార్డులో సిపిఎం అభ్యర్థిని గుడిమెట్ల రజితపై కాంగ్రెస్ అభ్యర్థి కట్ల సంతోష్ 185 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారు. సంతోష్ కు 656, రజితకు 471 ఓట్లు లభించాయి. 10వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని బొడ్డు త్రివేణి పై సిపిఎం అభ్యర్థి కిన్నెర కృష్ణ 292 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. కృష్ణకు 722, త్రివేణి కి 430 ఓట్లు లభించాయి. 11వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి కొల్లి రమేష్ పై బీఆర్ఎస్ అభ్యర్థి దొంతెబోయిన వెంకటేశ్వర్లు 379 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 796, రమేష్ కు 417 ఓట్లు లభించాయి. 12వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని మిట్టపల్లి కృష్ణవేణిపై బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని సునీత 30 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. సునీతకు 393, కృష్ణవేణికి 363 ఓట్లు లభించాయి.

మిగతా 2లో




## ఓపెన్ కాస్ట్‌లో డ్రైవర్ల సెల్‌ఫోన్లపై ఆంక్షలు

**టీ మీడియా,ఫిబ్రవరి13, రుద్రంపూర్ :** గతంలో సింగరేణి సంస్థలో ఏదైనా ప్రమాదం జరిగితే దానిపై లోతైన విచారణ జరిపి, మళ్లీ అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకునేవారు. అయితే ప్రస్తుతం ప్రభుత్వ మారింది. అధికారుల తీరు కూడా అంతకు మించి మారిందని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వెంకటేష్ ఖని ఓపెన్ కాస్ట్ లో ఇటీవల ఓబీ పనులు నిర్వహిస్తున్న కాంట్రాక్ట్ సంస్థకు చెందిన వాహనాలు వరుసగా ప్రమాదాలకు గురవుతున్నాయి. ప్రమాదాల నివారణపై దృష్టి పెట్టాల్సిన సమయంలో, ఘటనల ఫొటోలు మీడియాకు వెళుతున్నాయనే అనుమానంతో డ్రైవర్ల సెల్‌ఫోన్లపై అధికారులు ఆంక్షలు విధించినట్లు సమాచారం. ఇకపై క్వారీలోకి ఎవరూ సెల్‌ఫోన్ తీసుకురావద్దని, మైనింగ్ ప్రాంతంలోకి వెళ్లే ముందు ఫోన్లను మ్యాన్‌వే వద్ద జమ చేయాలని

మిగతా 2లో



## ఖాతాదారులకు భద్రత పట్ల అవగాహన సదస్సు

**-బ్రాంచ్ మేనేజర్ కొప్పుల సౌజన్య**

**టీ మీడియా, ఫిబ్రవరి13, తిరుమలాయపాలెం**: తిరుమలాయపాలెం కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ నేతృత్వంలో, వినియోగదారులందరికీ తమ బ్యాంక్ ఖాతా భద్రత పట్ల అవగాహన కల్పించడం జరుగుతోంది.అర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సులో బాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్బిఐ నిబంధనల ప్రకారం, ప్రతి ఖాతాదారుడు తమ కేవైసీ కనౌయువర్ కస్టమర్ వివరాలను ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేసుకోవడం తప్పనిసరి.ఖాతా భద్రత: మీ ఖాతా లావాదేవీలు సురక్షితంగా ఉండటానికి మరియు మోసాలను అరికట్టడానికి ఇది సహాయపడుతుంది.అవాంతరాలు లేని సేవలు: మీ కేవైసీ అప్‌డేట్ లేకపోతే, భవిష్యత్తులో నగదు విత్ డ్రా లేదా ఇతర బ్యాంకింగ్ సేవలలో ఇబ్బందులు ఎదురుకావచ్చు బ్యాంకింగ్ సేవలను నిరంతరాయంగా పొందడానికి, ప్రతి వినియోగదారుడు తమ ఖ్జని నిర్ణీత గడువులోగా పూర్తి చేసుకోవాలని బ్రాంచ్ మేనేజర్ తెలియచేసారు.ఈ కార్యక్రమం లో బ్రాంచ్ మేనేజర్ కొప్పుల సౌజన్య, అసిస్టెంట్ మేనేజర్ శరత్ చంద్రిక ఫీల్డ్ ఆఫీసర్ కె. భరత్ మరియు శాఖ సిబ్బంధి పాల్గొన్నారు. ఏదైనా సహాయం కోసం నేరుగా బ్యాంకును లేదా మీ పరిధిలోని పి ఏ సి ఎస్ సొసైటీ సీఈఓ లను సంప్రదించాలని బ్రాంచి మేనేజర్ కొప్పుల సౌజన్య తెలియజేశారు.



## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ

**టీ మీడియా ,ఫిబ్రవరి 13, భూర్గంపాడు :** భూర్గంపాడు మండలం సారపాక లోని మెయిన్ సెంటర్ లో తెలంగాణ రాజ్యాధికార పార్టీ జెండా ఆవిష్కరణ ఘనంగా జరిగింది. తెలంగాణ రాజ్యాధికార పార్టీలో కొత్త ఉత్సాహం నెలకొన్నది. ఈ రోజు పార్టీ అధ్యక్షుడు, వ్యవస్థాపకుడు తీన్మార్ మల్లన్న ఆదేశాల మేరకు రాష్ట్ర కమిషన్ కమిటీ చైర్మన్, ఉమ్మడి ఖమ్మం జిల్లాల ఇన్‌చార్జ్ బంచాడు నర్సయ్యగౌడ్ పర్యవేక్షణలో జిల్లా అధ్యక్షుడు మల్లెలు వీరన్న ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించబడింది.బూర్గంపాడు మండల పార్టీ అధ్యక్షుడు వి.రామకృష్ణ సమర్థవంతమైన నిర్వహణలో ఈ కార్యక్రమం వికసితమైంది. జిల్లా అధ్యక్షుడు మల్లెలు వీరనారాయణ పార్టీ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడిన వీరన్న, తీన్మార్ మల్లన్న ఆశయాలు, దృష్టి పూర్తిగా అమలు చేస్తూ పార్టీని మరింత బలోపేతం చేయాలని, కార్యకర్తలందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రాజ్యాధికార పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజల సమస్యల పరిష్కారానికి, స్థానిక అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు స్రవంతి, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర ప్రశాంత్ గౌడ్, ఉపాధ్యక్షురాలు వి.తిరుపతమ్మ, సెక్రటరీ డి.లక్ష్మి, కార్మిక విభాగం నాయకుడు ఎం.రమేష్, జిల్లా యూత్ లీడర్ ఎడరీ రమేష్ తదితర ప్రముఖ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం సమర్థవంతంగా ముగిసిన తర్వాత, పార్టీ స్థాయిలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి కార్యకర్తలను ఉత్తేజపరచాలని నిర్ణయించారు. ఈ జెండా ఆవిష్కరణ భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీ ఆకట్టుకునేలా మార్గదర్శకంగా నిలిచే అవకాశం ఉంది.

## ఓపెన్ కాస్ట్‌లో డ్రైవర్ల

అధికారుల నుండి ఆదేశాలు జారీ అయినట్లు తెలుస్తోంది.భర్త కొడితే బాధ లేదు కానీ.. తోటి కోడలు నవ్వితే కోపం వచ్చినట్లుంది ప్రస్తుత పరిస్థితి" అంటూ కార్మికులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రమాదాలు చిన్నవిగా ఉండటం వల్ల ప్రాణనష్టం జరగలేదని అధికారులు చెబుతున్నా, నిర్లక్ష్యంతో పెద్ద ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారని కార్మిక సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. డ్రైవర్ల సెల్‌ఫోన్లపై ఆంక్షలు విధించడం కంటే భద్రతా ప్రమాణాలు పాటించని కాంట్రాక్టర్ సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవడమే ప్రధాన లక్ష్యంగా ఉండాలని, మీడియా వార్తలపై కాకుండా భద్రతపై దృష్టి సారించాలని కార్మిక సంఘాలు కోరుతున్నాయి.

# డోర్నకల్ మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ కైవసం

**టి మీడియా, ఫిబ్రవరి 13,డోర్నకల్:**శుక్రవారం వెలువడిన డోర్నకల్ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 11 వార్డుల్లో కాంగ్రెస్ , 4 వార్డుల్లో బిఆర్ఎస్ గెలవడం జరిగింది. అధికార కాంగ్రెస్ పార్టీ కి డోర్నకల్ చైర్మన్ పీఠం దక్కనుంది. ఫలితాల వివరాలు.

**కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచిన అభ్యర్థులు**

1 వ వార్డు మాదా లావణ్య 2 వ వార్డు భూక్యా ప్రమీల 3 వ వార్డు బాధవత్ వీరన్న 5 వ వార్డు బాధవత్ హేమలత 6 వ వార్డు రాజకుమారి 7 వ వార్డు తేజవత్ నవీన్ 10 వ వార్డు మల్లం ప్రవీణ 11 వ వార్డు బొబ్బల సంధ్య 12 వ వార్డు బడేటి రామ కోటేష్ 13 వ వార్డు ఎల్లావుల సువర్ణ 15 వ వార్డు గారే రమేష్

**బిఆర్ఎస్ నుండి గెలిచిన అభ్యర్థులు**

4 వ వార్డు ధరవత్ రమేష్ 8 వ వార్డు గుగులోత్ రాము 9 వ వార్డు బోరగళ్ల శరత్.14 వ వార్డు అంగోత్ శైలజ.ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ హవా

టీ మీడియా,ఫిబ్రవరి 13 , ఖమ్మంరూరల్: .ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతంఅయింది.మొత్తం వార్డు: 32ఏకగ్రీవం :1 (15వ వార్డ్- కాంగ్రెస్)

**గెలుపొందిన వార్డులు.**

1వ వార్డ్... కాంగ్రెస్ (5 మెజారిటీ)2వ వార్డ్... కాంగ్రెస్ (190 మెజారిటీ)3వ వార్డ్... ఇండిపెండెంట్ 4వ వార్డ్... కాంగ్రెస్ (79 మెజార్టీ5వ వార్డ్... కాంగ్రెస్ (540 మెజారిటీ)6వ వార్డ్... కాంగ్రెస్ (25 మెజారిటీ)7వ వార్డ్... కాంగ్రెస్ (355 మెజార్టీ)8వ వార్డ్... కాంగ్రెస్ (456 మెజారిటీ)9వ వార్డ్... కాంగ్రెస్ (416 మెజారిటీ)10వ వార్డ్...బిఆర్ఎస్ (55 మెజారిటీ)11వ వార్డ్... కాంగ్రెస్ (55 మెజారిటీ)12వ వార్డ్... బీఆర్ ఎస్ 13వ వార్డ్... కాంగ్రెస్ (704 మెజారిటీ)14వ వార్డ్... కాంగ్రెస్ (313 మెజర్టీ)15వ వార్డ్...కాంగ్రెస్ (ఏకగ్రీవం)16వ వార్డ్... కాంగ్రెస్ (138 మెజారిటీ)17వ వార్డ్... కాంగ్రెస్ 18వ వార్డ్... కాంగ్రెస్ (6 మెజారిటీ)19వ వార్డ్... కాంగ్రెస్ (14 మెజారిటీ)20వ వార్డ్... సిపిఎం 21వ వార్డ్... కాంగ్రెస్ (218 మెజారిటీ)22వ వార్డ్... కాంగ్రెస్ 23వ వార్డ్... కాంగ్రెస్ (80 మెజార్టీ)24వ వార్డ్... కాంగ్రెస్ 25వ వార్డ్... కాంగ్రెస్ (403 మెజర్టీ)26వ వార్డ్... కాంగ్రెస్ 27వ వార్డ్... కాంగ్రెస్ (90మెజారిటీ)28వ వార్డ్... సీపీఐ 29వ వార్డ్... కాంగ్రెస్ (189 మెజారిటీ)30వ వార్డ్... సీపీఐ (14 మెజారిటీ)31వ వార్డ్... సిపిఎం (351)32వ వార్డ్... సీపీఐ (16 మెజారిటీ).




## కొత్తగూడెం కార్పొరేషన్ పై ఎర్రజెండా

**-అతిపెద్ద పార్టీగా సీపీఐ**

**టీ మీడియా, ఫిబ్రవరి13, కొత్తగూడెం :**తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో కొత్తగా ఏర్పడిన కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ వేదికగా ఆసక్తికర పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాంగ్రెస్ పార్టీ తన ఆధిపత్యాన్ని చాటుకోగా, కొత్తగూడెం కార్పొరేషన్‌లో మాత్రం సీపీఐ అతిపెద్ద పార్టీగా అవతరించింది. ఇక్కడ ఏ పార్టీకి స్పష్టమైన మెజారిటీ రాకపోవడంతో ఇప్పటికే క్యాంపు రాజకీయాలు వేడెక్కాయి.మొత్తం 60 డివిజన్లు ఉన్న కొత్తగూడెం కార్పొరేషన్‌లో సీపీఐ మిత్రపక్షాలతో కలిసి 25 స్థానాల్లో విజయం సాధించి ముందంజలో ఉంది. అధికార కాంగ్రెస్ పార్టీ 21 డివిజన్లను కైవసం చేసుకోగా, బీఆర్ఎస్ 9 స్థానాల్లో గెలుపొంది కింగ్ మేకర్‌గా మారింది. బీజేపీ, సీపీఎం తలో స్థానాన్ని గెలుచుకోగా, ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు విజయం సాధించారు. స్వతంత్రులలో ముగ్గురు ఇప్పటికే సీపీఐకి మద్దతు ప్రకటించే అవకాశం ఉండటంతో ఎర్రజెండా పీఠం ఎక్కే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి!కార్పొరేషన్ పీఠాన్ని దక్కించుకోవడానికి సీపీఐ , కాంగ్రెస్ పార్టీలు తమ ప్రయత్నాలను ముమ్మరం చేశాయి. తమ అభ్యర్థులు చేజారిపోకుండా ఉండేందుకు సీపీఐ ఇప్పటికే క్యాంపు రాజకీయాలకు తెరలేపింది. మరోవైపు, బీఆర్ఎస్ గెలిచిన 9 స్థానాలు ఇక్కడ అత్యంత కీలకం కానున్నాయి. కాంగ్రెస్‌తో ఉన్న విభేదాల దృష్ట్యా బీఆర్ఎస్ శ్రేణులు సీపీఐకి మద్దతు ఇచ్చే దిశగా ఆలోచిస్తున్నట్లు సమాచారం. పాల్వంచ మున్సిపాలిటీని కొత్తగూడెంలో విలీనం చేసిన తర్వాత జరిగిన మొదటి ఎన్నికలు కావడంతో ఈ విజయం అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారింది.ఖమ్మం , భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లోని ఏడు మున్సిపాలిటీల్లో కాంగ్రెస్ పార్టీ వన్ సైడ్ విజయాలను నమోదు చేసింది. అయితే ఫలితాల వెల్లడి సమయంలో కొన్ని చోట్ల రీకౌంటింగ్ వివాదాలు తలెత్తాయి. ముఖ్యంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నియోజకవర్గ పరిధిలోని ఏదులాపురం మున్సిపాలిటీలో బీఆర్ఎస్ అభ్యర్థి కేవలం 3 ఓట్ల తేడాతో ఓడిపోవడంతో ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ అభ్యర్థులు ఓడిపోయిన చోట రీకౌంటింగ్ నిర్వహిస్తూ, తమకు అవకాశం ఇవ్వడం లేదని బీఆర్ఎస్ శ్రేణులు ఆందోళనకు దిగాయి. వైరా, సత్తుపల్లి, కల్లూరులో కూడా ఇదే తరహా వివాదాలు కొనసాగుతున్నాయి.

## ఉమ్మడి ఖమ్మం జిల్లాలో

24బీఆర్ఎస్ -2స్వతంత్రులు -6 .కల్లూరు: - 20 వార్డులుకాంగ్రెస్- 12బీఆర్ఎస్ -6బీజేపీ - 1ఇతరులు -1మధిర : 22 వార్డులుకాంగ్రెస్-18బీఆర్ఎస్-1ఇతరులు-3సత్తుపల్లి -23 వార్డులు:కాంగ్రెస్ -17బీఆర్ఎస్-6 వైరా: 20 వార్డులుకాంగ్రెస్ - 12 బీఆర్ఎస్-5స్వతంత్రులు - 3అశ్వరావుపేట: 22 వార్డులుకాంగ్రెస్-17బీఆర్ఎస్-2బీజేపీ-1స్వతంత్రులు -2ఇల్లెందు: 24 వార్డులుకాంగ్రెస్ -19బీఆర్ఎస్ -3ఇతరులు -3.కొత్తగూడెం

## వైరా మున్సిపాల్టీ

13వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని మాదినేని నాగరాణిపై కాంగ్రెస్ అభ్యర్థిని ముళ్ళపాటి విజయలక్ష్మి 230 ఓట్ల మెజారిటీతో గెలుపొందింది. విజయలక్ష్మికి 490, నాగరాణికి 260 ఓట్లు లభించాయి.బీఆర్ఎస్ అభ్యర్థిని దామ ఉమా పై14 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి వాంకుడోత్ వీరన్న పై కాంగ్రెస్ అభ్యర్థి దీరావత్ వెంకటేశ్వర్లు 430 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. వెంకటేశ్వర్లకు 793, వీరన్న కు 363 ఓట్లు లభించాయి. 15వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపుడి రాజ్యలక్ష్మిపై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 18 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. శైలజకు 611, రాజ్యలక్ష్మి కి 593 ఓట్లు లభించాయి. 16వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థి రాచబంటి బాలకృష్ణపై కాంగ్రెస్ అభ్యర్థి రాచబంటి బలరామయ్య 87 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. బలరామయ్యకు 572 బాలకృష్ణ కు 485 ఓట్లు లభించాయి. 17వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచర్ల పద్మపై కాంగ్రెస్ అభ్యర్థిని బత్తుల సుమతి 241 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సుమతికి 605, పద్మకు 364 ఓట్లు లభించాయి. 18 వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని రాచబంటి శ్రీదేవి పై కాంగ్రెస్ అభ్యర్థిని గోరింట్ల శ్రీదేవి 279 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. గోరింట్ల శ్రీదేవి కి 745, రాచబంటి శ్రీదేవికి 466 ఓట్లు లభించాయి. 19వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని దామ ఉమాపై కాంగ్రెస్ బలపరిచిన స్వతంత్ర అభ్యర్థిని చింతనిప్పు సులోచన 124 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. సులోచనకు 575, ఉమకు 451 ఓట్లు లభించాయి. 20వ వార్డులో బీఆర్ఎస్ అభ్యర్థిని ఆదూరి రాధపై కాంగ్రెస్ అభ్యర్థిని ఉంద్రు వరలక్ష్మి 428 ఓట్ల మెజార్టీతో విజయం సాధించింది. వరలక్ష్మికి 670, రాధకు 242 ఓట్లు లభించాయి.ూశ్రీంశీ క్ష్మమ్మిుం - కల్లూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్ దే హవా..15వ వార్డు ఫలితంలో ఉత్కంఠ...15వ వార్డు ఫలితం పై సుమారు రెండు గంటల పాటు ఉత్కంఠ నెలకొంది. ఈ వార్డులో మొత్తం 1218 ఓట్లు పోలయ్యాయి. అయితే మొదట ఓట్ల లెక్కింపు సమయంలో కాంగ్రెస్ అభ్యర్థిని రాంపూడి రాజ్యలక్ష్మి పై సిపిఐ అభ్యర్థిని నల్లమోతు శైలజ 16 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. అయితే మొత్తం 1218 ఓట్లకు గాను అభ్యర్థుల వారీగా విడగొట్టిన ఓట్ల సంఖ్య 1215 మాత్రమే తేలాయి. దీంతో మరో మూడు ఓట్ల మిస్సింగ్ పై రీకౌంటింగ్ నిర్వహించారు. అయితే ఆ మూడు ఓట్లు కూడా సిపిఐ అభ్యర్థిని శైలజ కు లభించాయి. చివరకు 19 ఓట్ల మెజార్టీ శైలజ కు వచ్చింది. కాంగ్రెస్ అభ్యర్థినికి పోస్టల్ బ్యాలెట్ ఒకటి రావడంతో సిపిఐ అభ్యర్థిని శైలజ 18 ఓట్లతో గెలుపొందినట్లు అధికారులు ప్రకటించారు.

# ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ హవా

**టీ మీడియా,ఫిబ్రవరి 13 , ఖమ్మంరూరల్:**

.ఎదులాపురం మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతంఅయింది.మొత్తం వార్డు: 32ఏకగ్రీవం :1 (15వ వార్డ్- కాంగ్రెస్)

**గెలుపొందిన వార్డులు.**

1వ వార్డ్... కాంగ్రెస్ (5 మెజారిటీ)2వ వార్డ్... కాంగ్రెస్ (190 మెజారిటీ)3వ వార్డ్... ఇండిపెండెంట్ 4వ వార్డ్... కాంగ్రెస్ (79 మెజార్టీ5వ వార్డ్... కాంగ్రెస్ (540 మెజారిటీ)6వ వార్డ్... కాంగ్రెస్ (25 మెజారిటీ)7వ వార్డ్... కాంగ్రెస్ (355 మెజార్టీ)8వ వార్డ్... కాంగ్రెస్ (456 మెజారిటీ)9వ వార్డ్... కాంగ్రెస్ (416 మెజారిటీ)10వ వార్డ్...బిఆర్ఎస్ (55 మెజారిటీ)11వ వార్డ్... కాంగ్రెస్ (55 మెజారిటీ)12వ వార్డ్... బీఆర్ ఎస్ 13వ వార్డ్... కాంగ్రెస్ (704 మెజారిటీ)14వ వార్డ్... కాంగ్రెస్ (313 మెజర్టీ)15వ వార్డ్...కాంగ్రెస్ (ఏకగ్రీవం)16వ వార్డ్... కాంగ్రెస్ (138 మెజారిటీ)17వ వార్డ్... కాంగ్రెస్ 18వ వార్డ్... కాంగ్రెస్ (6 మెజారిటీ)19వ వార్డ్... కాంగ్రెస్ (14 మెజారిటీ)20వ వార్డ్... సిపిఎం 21వ వార్డ్... కాంగ్రెస్ (218 మెజారిటీ)22వ వార్డ్... కాంగ్రెస్ 23వ వార్డ్... కాంగ్రెస్ (80 మెజార్టీ)24వ వార్డ్... కాంగ్రెస్ 25వ వార్డ్... కాంగ్రెస్ (403 మెజర్టీ)26వ వార్డ్... కాంగ్రెస్ 27వ వార్డ్... కాంగ్రెస్ (90మెజారిటీ)28వ వార్డ్... సీపీఐ 29వ వార్డ్... కాంగ్రెస్ (189 మెజారిటీ)30వ వార్డ్... సీపీఐ (14 మెజారిటీ)31వ వార్డ్... సిపిఎం (351)32వ వార్డ్... సీపీఐ (16 మెజారిటీ).















## సీపీఐ(ఎం) అభ్యర్థుల గెలుపు

**టీ మీడియా,ఫిబ్రవరి13, హైదరాబాద్ :** మున్సిపల్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి ఊరడి సుదర్శన్ రెడ్డి సతీమణి హైమావతి గెలుపొందారు.ఎదులాపురం మున్సిపాలిటీ 20వ వార్డు సీపీఐ(ఎం) అభ్యర్థి గాది మల్లయ్య విజయం సాధించారు.వైరా మున్సిపాలిటీలో పదవ వార్డ్ మెంబర్ సిపిఐ(ఎం) అభ్యర్థి కిన్నెర కృష్ణయ్య ఘన విజయం సాధించారు.నర్సంపేట మున్సిపాలిటీలో 10 వ వార్డు కౌన్సిలర్‌గా సీపీఐ(ఎం) అభ్యర్థి, మాజీ ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ అధ్యక్షుడు హనుమకొండ శ్రీధర్ గెలిచారు.హుజూర్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో సీపీఐ(ఎం) కౌన్సిలర్ అభ్యర్థి శీలం నాగమణి శ్రీనివాస్ ఘన విజయం సాధించారు. స్వతంత్ర అభ్యర్థి ములకలపల్లి రమాదేవిపై 517 ఓట్ల భారీ మెజార్టీతో ఆమె గెలుపొందారు.జనగామ మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో సీపీఐ(ఎం) అభ్యర్థి బూడిద జ్యోతి గోపి 95 ఓట్ల మెజార్టీతో ఘనవిజయం సాధించారు.

### ఆర్థిక డిజిటల్ అక్షరాస్యతపై అవగాహన సదస్సు

**టీ మీడియా,ఫిబ్రవరి13, మధిర:** మండలం మడుపల్లి గ్రామంలో శుక్రవారం రోజు ప్రభుత్వ రంగ సంస్థ మడుపల్లి శాఖ తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ప్రవేశపెట్టే పథకాలపై గ్రామ ప్రజలకు నాబార్డ్ వారి ఆర్థిక అక్షరాస్యత నిధులు సహకారంతో అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా కళాజాత బృందం వారు బ్యాంకు ద్వారా అందించే పథకాలను వివరించారు. ఈ సందర్భంగా గ్రామీణ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కె.నాగలక్ష్మి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో ఉన్న ప్రతి ఒక్కరు సురక్ష బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.20 రూపాయల చెల్లిస్తే రూ.2 లక్షల వరకు ప్రమాద బీమా వర్తిస్తుందని అన్నారు.జీవనజ్యోతి బీమా యోజన పథకం కింద ఏడాదికి రూ.436 రూపాయలు చెల్లిస్తే జీవిత బీమా రూ.2లక్షలు వరకు వర్తిస్తుందని అన్నారు.జన్ ధన్ ఖాతా ద్వారా జీరో అకౌంట్ ఉచితంగా తెరుస్తామని బ్రాంచ్ మేనేజర్ కె.నాగలక్ష్మి తెలిపారు.



### ప్రశాంతంగా పురపాలక ఎన్నికల కౌంటింగ్...

**-జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి**

**టీ మీడియా,ఫిబ్రవరి13, ఖమ్మం:**జిల్లాలోని 5 మున్సిపాలిటీలకు సంబంధించి కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.జిల్లా కలెక్టర్ ప్రియదర్శిని కళాశాలలో ఏర్పాటు చేసిన ఏదులాపురం మున్సిపల్ కౌంటింగ్ సెంటర్ లో గురువారం కౌంటింగ్ ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. అనంతరం కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ మానిటరింగ్ సెల్ నుండి అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి 5 మునిసిపాలిటీల కౌంటింగ్ ప్రక్రియను పర్యవేక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి ఖమ్మం జిల్లాలో మధిర, సత్తుపల్లి, ఏదులాపురం, వైరా, కల్లూరులో ఉదయం 8 గంటలకు కౌంటింగ్ ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో 2 రౌండ్ ల చొప్పున కౌంటింగ్ ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి ఫలితాలు ప్రకటించామని అన్నారు.

### కౌంటింగ్ కేంద్రం

ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులు మరోసారి బ్యాలెట్లను లెక్కించాలని అధికారులకు పదేపదే విజ్ఞప్తి చేసినప్పటికీ అధికారులు పట్టించుకోలేదు. దీంతో పోటీలో ఉన్న అభ్యర్థులు వారి తరఫున ఉన్న కౌంటింగ్ ఏజెంట్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో వారిని బయటికి పంపించడంతో విషయం తెలుసుకున్న బీఆర్ఎస్, సీపీఎం పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున కౌంటింగ్ కేంద్రం వద్ద చేరుకుని దాదాపు గంట నుండి తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ ధర్నాకు ఉపక్రమించారు. అక్కడికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సైతం భారీగా చేరుకోవడంతో ఒక్కసారిగా ఉద్రిక్త వాతావరణం నెలకొంది. పోలీసులు రంగప్రవేశం చేసి బీఆర్ఎస్ శ్రేణులను అదుపు చేసేందుకు ప్రయత్నిస్తున్నారు.

# మురిగిపోయిన పోస్టల్ బ్యాలెట్ 3 ఓట్లు



**టీ మీడియా,ఫిబ్రవరి13, అశ్వారావుపేట** :నిరక్షరాస్యులు లకు ఓటు వేయడం రాలేదంటే ఏమో అవగాహన లేదేమో అనుకోవచ్చు.పెద్ద చదువులు చదివి,ప్రభుత్వం ఉద్యోగం చేస్తూ ఓటు వేయడం రాలేదంటే ఏమనుకోవాలి. స్థానిక ఎన్నికల్లో ఒక్క ఓటు కీలకమే. అలాంటి ది ఓటు వేసే విధానం ఇంకా తెలియాలంటే బాధపడాల్సిన విషయమే. మున్సిపల్ ఎన్నికల పోలింగ్ లో 27 మంది పోస్టల్ బ్యాలెట్ కు అప్లై చేసుకున్నారు.అయింది 27 ఓట్లు పోల్ అయినప్పటికీ 3 ఓట్లు ను (ఇన్వాలిడ్ )చెల్లని ఓట్లు గా నమోదు చేశారు.కాంగ్రెస్ కు 16,బీఆర్ఎస్, సీపీఐ(ఎం) కు చెరో మూడు చొప్పున, స్వతంత్రులు ఇరువురికి చెరొకటి చోప్పున ఓట్లు పోల్ అయ్యాయి. 17 వ వార్డు జనరల్ (మహిళ) లో ముగ్గురు పోటీపడ్డారు. ఇందులో బీజేపీ అభ్యర్థి గుంట గీత శ్రీ కి 258, కాంగ్రెస్ అభ్యర్థి చారుగుండ్ల లక్ష్మి శైలజ కి 213, బీఆర్ఎస్ అభ్యర్థిని లింగిశెట్టి నాగదేవి కి 8 ఓట్లు పోల్ అయ్యాయి. ఈ వార్డులో 3 బ్యాలెట్ ఓట్లు పోలైనప్పటికీ అవి చెల్లని ఓట్లు అయ్యాయి.రెండో వార్డులో నమోదైన నాలుగు ఓట్లలో కాంగ్రెస్ 3, బీఆర్ఎస్ 1 చొప్పున వచ్చాయి. 9 వ వార్డు లో పోలైన ఒక ఓటు బీఆర్ఎస్ కు వచ్చింది. 10 వ వార్డు లో నమోదైన ఒక ఓటు కాంగ్రెస్ కు వచ్చింది. 11 వ వార్డు లో పోలైన ఒక ఓటు కాంగ్రెస్ కు పడింది. 14 వ వార్డు లో పోలైన 2 ఓట్లు కాంగ్రెస్ కు వచ్చాయి. 15 వ వార్డు లో పోలైన ఒక ఓటు బీఆర్ఎస్ కు పడింది. 18 వ వార్డు లో పోలైన 2 ఓట్లు కాంగ్రెస్ కు వచ్చాయి. 19 వ వార్డు లో పోలైన 3 ఓట్లు లో కాంగ్రెస్ కు 2, స్వతంత్ర అభ్యర్థికి ఒక ఓటు పడ్డాయి.20 వ వార్డు లో పోలైన ఒక ఓటు కాంగ్రెస్ కు వచ్చింది. 21 వ వార్డు లో పోలైన 4 ఓట్లు లో సీపీఐ(ఎం) కు 3, స్వతంత్ర అభ్యర్థి కి 1 వచ్చాయి. 22 వ వార్డు లో పోలైన 3 ఓట్లు కాంగ్రెస్ కు పడ్డాయి. వాస్తవానికి ఈ వార్డులో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ విశ్రాంత ఉద్యోగి పోటీ చేసినా ఆయన కు పోస్టల్ బ్యాలెట్ ఓట్ పడలేదు.



### అటవీ సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర

**అడవుల పై ఆదివాసీలకే హక్కు**

**ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి**

**టీ మీడియా,ఫిబ్రవరి13, సింగరేణి (కారేపల్లి):** కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అటవీ సంపద ను కార్పొరేట్లకు కట్టబెట్టే కుట్ర చేస్తున్నాయని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు అనంతరెడ్డి అన్నారు.కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామంలో ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వదేశీ పేరుతో విదేశీ సంస్థలతో చేతులు కలిపి దేశ సంపదను మొత్తం స్వాహా చేస్తున్నారు. బ్రిటిష్ వారు చేసిన దోపిడి పద్ధతులను నేడు బిజెపి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్నాయన్నారు. దేశంలోనే ఆదివాసుల పైన గిరిజనుల పైన ఇతర నిరుపేదల పైన ముఖ్యంగా మధ్య భారతం లోని ఆదివాసుల పైన మరణకాండాలను మోడీ ,షా ప్రభుత్వం కొనసాగిస్తున్నదన్నారు. మైనింగ్, ఓపెన్ కాస్ట్, పర్యటక కేంద్రాల పేరుతో ఆదివాసి సమూహాలను అడవుల నుండి గెంటివేసే కుట్ర చేస్తున్నారనీ అన్నారు. అడవుల్లోనే అపారమైన సహజ సంపదను ఖనిజ నిక్షేపాలను వనరులను దేశ ప్రజలే అనుభవించే హక్కు ఉందన్నారు. పంజాబ్, ఢిల్లీ, రాజస్థాన్ తదితర రైతులపై నిర్బంధాన్ని మోపి రైతు వ్యతిరేక చట్టాలను ముందుకు తెచ్చిందని కార్మికుల ఐక్యతను చీల్చి , శ్రమను దోపిడీ చేసేందుకు 404 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడులుగా తెచ్చిందన్నారు. దీనిపై పోరాటాలే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి పోలురి శ్రీనివాసరావు, సబ్ డివిజన్ కార్యదర్శి భూక్య శివ నాయక్, జిల్లా నాయకులు సుంకర బుచ్చయ్య, దంతాల నారాయణ, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారుల గృహప్రవేశం

**టీ మీడియా,ఫిబ్రవరి13, సింగరేణి (కారేపల్లి):**ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఇంటి నిర్మాణం పూర్తి కావటంతో కారేపల్లి మండల పప్పుల శ్రీను--జ్యోతి దంపతులు శుక్రవారం గృహప్రవేశం చేశారు. సొంత ఇల్లు లేక తాము ఎన్నో ఇబ్బందులు పడ్డామని తమకు ఇల్లు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి, ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.గృహప్రవేశ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి సొంత ఇల్లు అనేది వారి జీవితకాల కోరిక మాత్రమే కాదని ఆత్మగౌరవానికి ప్రతీక అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికీ దశల వారీగా ఇళ్లు మంజూరు చేస్తోందని తెలిపారు. ఇల్లు నిర్మాణ దశలో లబ్ధిదారులకు రూ.5 లక్షలు ఎటువంటి దళారి వ్యవస్థ లేకుండా గ్రీన్ ఛానెల్ ద్వారా నేరుగా జమ అవుతుండటం ఆనందదాయకమన్నారు. గృహప్రవేశం చేసిన లబ్దిదారులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బానోత్ వీరభద్రం, మధ్యాహ్నపు సుధాకర్, కందుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





### కోదాడ మున్సిపాలిటీ కాంగ్రెస్ హస్తగతం

**కాంగ్రెస్-27,స్వతంత్ర-5బి ఆర్ ఎస్-3**

**టీ మీడియాఫిబ్రవరి 13,కోదాడ :**

**గెలుపొందిన వార్డులు.**

1. కాంగ్రెస్ -సామినేని నరేష్ (1038)2. కాంగ్రెస్ -కాటంరాజు3. కాంగ్రెస్-గోపి4. కాంగ్రెస్-సుజాత (168)5. దీక్ష్మా -కందుల చంద్రశేఖర్ (70)6. కాంగ్రెస్-తుమ్మల నాగేంద్రమ్మ కన్నయ్య (468)7. కాంగ్రెస్ -చైతన్య నాయక్ (381)8. కాంగ్రెస్-రామిశెట్టి ఉదయశ్రీ హరిప్రసాద్ (727)9. దీక్ష్మా- చీమ నరేష్ (50)10. దీక్ష్మా -మామిడి రామారావు (78) 11. కాంగ్రెస్ (ఏకగ్రీవం)12. కాంగ్రెస్-గుండపనేని పద్మావతి (106)13. కాంగ్రెస్ -సైదాబాబు (160)14. కాంగ్రెస్ -ఖఖక్ష్మ (854)15. కాంగ్రెస్-షఫీ (237)16. కాంగ్రెస్ -ఖాజా అబ్బాస్ (16) 17. కాంగ్రెస్-నర్సయ్య (356)18. స్వతంత్ర-సుబ్బారావు (20)19. కాంగ్రెస్ -కోలా కోటిరెడ్డి.(171)20. స్వతంత్ర-జిల్లపల్లి నాగేశ్వరావు (204)21. కాంగ్రెస్ (ఏకగ్రీవం)22. కాంగ్రెస్-తున్నాం కృష్ణ (324)23. కాంగ్రెస్-రంగమ్మ (230)24. కాంగ్రెస్-చాలపాటి కృష్ణ (364)25. స్వాతంత్ర-బాబా 26. కాంగ్రెస్-నేహా27. కాంగ్రెస్-షబ్28. కాంగ్రెస్-తోట శ్రీనివాస్ (764)29. స్వతంత్ర -స్వప్న (78)30. కాంగ్రెస్-కారింగుల ఉమా(1234)31. కాంగ్రెస్ (ఏకగ్రీవం)32. కాంగ్రెస్-పాశం శ్రీనివాస్(44)33. కాంగ్రెస్- ఏసు పాదం34. స్వతంత్ర-గంధం పాండు (230)35. కాంగ్రెస్ -పార సీతయ్య (794).

### మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన సర్పంచ్ , ఉప సర్పంచ్.



**టి మీడియా, ఫిబ్రవరి 13,బూర్గంపాడు:**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండల కేంద్రంలోని ఎంపీపీఎస్ స్కూల్లో మధ్యాహ్నం భోజనాన్ని తనిఖీ చేసిన బూర్గంపాడు సర్పంచ్ మందా నాగరాజు మరియు ఉపసర్పంచ్ గుండే వెంకన్న. విద్యార్థుల పట్ల ఎంతో శ్రద్ధ చూపుతున్న బూర్గంపాడు సర్పంచ్ ,ఉప సర్పంచ్ పాఠశాలలో చదువుతున్న పిల్లలందరికీ మంచి విద్యాబోధన అందించాలని, అలాగే మెరుగైన భోజనం అందించాలని అంతేకాకుండా ప్రభుత్వ ఆహార జాబితా ప్రకారం భోజనం ప్రతి రోజు జాబితాలో ఉన్న విధంగా అందించాలని సూచించారు. అనంతరం మంచినీటి సదుపాయం సక్రమంగా ఉండాలని,ఎప్పటికప్పుడు వాటర్ ట్యాంకులను శుభ్రపరచి విద్యార్థులకు మంచి నీటిని అందించాలని సర్పంచ్ మందా నాగరాజు సూచించారు.ఈ కార్యక్రమంలో బూర్గంపాడు సర్పంచ్ మంద నాగరాజు ఉపసర్పంచ్ గుండె వెంకన్న ప్రైమరీ స్కూల్ హెచ్ఎం జి శేషగిరి గ్రామ పంచాయతీ సిబ్బంది అనిల్, దిలీప్లు పాల్గొన్నారు.